

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 100 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 16 ఆగస్టు 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

## దేశానికి రక్షణగా.. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో
# 'మిషన్ సుదర్శన చక్ర'



- భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం
- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు
- త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు
- ఒకప్పుడు తిండిగింజల కోసం..
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు

మహాభారతంలో శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఎలాంటి ముప్పునుంచైనా దేశాన్ని రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను అనే ఆధునిక ఆయుధ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా 103 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో .. రాబోయే పదేళ్లలో అంటే 2035 నాటికి, దేశ భద్రత కోసం రక్షణా కవచాన్ని అందుబాటులోకి తేనున్నాం. అందుకే శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన చక్ర మార్గాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సుదర్శన్ చక్ర ఆయుధ వ్యవస్థ 2035 నాటికి అభివృద్ధి అవుతుంది. మిషన్ సుదర్శన్ చక్ర దేశ రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు ప్రార్ధనా స్థలాలు సహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కీలక ప్రదేశాలను సురక్షితంగా ఉంచేలా మిషన్ సుదర్శన చక్ర కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు.

2



## ఈసీని మేనేజ్ చేస్తే.. అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

- ఓట్ల గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ
- మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారు
- రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారు
- ఈసీ చర్యలు తీసుకుంటుంది
- ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతాం

## మళ్లీ బానిసత్వంలోకి తెలంగాణ పోయింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి
- 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది
- అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది
- గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నాం



హైదరాబాద్

పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న - మిగతా3లో



## మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

- "కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా
- కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు.
- ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి
- అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా

## అహింసా పద్ధతిలో మహాసంగ్రామం గెలిచాం

- సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి
- స్వాతంత్ర్య పోరాటంతో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించాం
- గోల్కొండ కోటలో 79వ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాము
- కులగణనతో వందేళ్ల కల నెరవేర్చాం
- పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నాం
- సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి
- సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్లలో ఆనందం చూశాం



హైదరాబాద్

స్వాతంత్ర్య పోరాటంతో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అహింసా పద్ధతిలో మహాసంగ్రామం గెలిచామని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' పటిష్ట భారత్ కోసం నెహ్రూ ఎన్నో చర్యలు చేపట్టారు. నెహ్రూ హయాంలోనే దేశ ప్రగతికి బలమైన పునాదులు పడ్డాయి. పంచవర్ష ప్రణాళికతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారు. తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాము. కులగణనతో వందేళ్ల కల నెరవేర్చాం. పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నాం. సామాజికంగా, ఆర్థికంగా తెలంగాణ బలపడాలి. సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్లలో ఆనందం చూశాం. వరంగల్‌లో ఇచ్చిన రైతు రుణమాఫీ హామీ నెరవేర్చాం. 25 లక్షల - మిగతా3లో



## ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

- ధర్మస్థళ తవ్వకాలపై శివకుమార్ సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుంది
- "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే
- ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం

## జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు

- గతేడాది కూడా కంటోన్‌మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది
- ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది.
- జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.
- తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి
- ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు, పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్‌మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. - మిగతా3లో




## 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

- లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది"
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన.
- ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం
### 10 మంది యాత్రికులు దుర్మరణం



బరద్వాన్

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు.. రోడ్డు ప్రమాదానికి గురౌవడంతో 10 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటనలో 35 మందికి గాయాలు కాగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బరద్వాన్ జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. నేషనల్ హైవే 19పై రోడ్డు ప్రక్కన ఆపి ఉంచిన ట్రక్కును బస్సు డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. నాలా ఫెర్రీ ఘాట్ వద్ద వేగంగా వెళ్తున్న బస్సు ఒక్కసారి ట్రక్కును ఢీకొట్టడంతో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల,ఆగస్టు15(సూర్యరేఖ)** మంచిర్యాల అల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో 76 వ స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరతమాత,మహాత్మా గాంధీ,అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..దేశ నాయకులు మనకు అందించిన స్వాతంత్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ముఖ్యంగా మన దేశం నేటి పోటీ ప్రపంచంలో అగ్రదేశాలకు దీటుగా అభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు.ముఖ్యంగా దేశానికి వెన్నె ముకగా వ్యవహరిస్తున్నటువంటి సైనిక రంగంలో భారత్ పైచేయి సాధిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కష్టపడుతూ లక్ష్యాలను సాధించి సమాజంలో అత్యుత్తమ జీవితాన్ని కొనసాగించాలనికోరారు. భారతదే శంలో ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ సారధ్యంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని







అన్నారు.ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక రంగంలో అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేస్తూ,ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి చేయూతనిచ్చి అత్యుత్తమ పౌరులుగా ఖ్యాతి గడించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎనలేని అభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉపాధి రంగంలో అభివృద్ధి గణనీయంగా సాధిస్తూ,ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు.యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని అద్భుతమైన జీవితాన్ని కొనసాగించాలని వారు సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి నైతిక విలువలతో విద్యనందించడం జరుగుతున్నదని తెలుపుతూ చక్కటి ప్రణాళికలను అమలుపరచడం ద్వారా నేడు దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యా సంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తున్నారని ప్రశంసించారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. మతసామరస్యాన్ని పెంపొందించి శాంతిస్థాపనకై ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషిచేసి సమాజానికి వెన్నుదన్నుగా ఉండాలని కోరారు.వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ దేశ నాయకుల వేషధారణలో విచ్చేసి ప్రాంగణానికి వన్నె తెచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 41 వ డివిజన్లో వంద రోజుల కార్యక్రమం




**గోదావరిఖని,ఆగస్టు15(సూర్య రేఖ) :** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు 11 డివిజన్,41వ డివిజన్ లో డ్రై డే ఫ్రైడే తో పాటుగా కమ్యూనిటీ టాయిలెట్స్ ను డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి పరిశీలించి వంద రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా డివిజన్ లో ఉన్న ప్రజలకు నీటి నిలువ వల్ల దోమల వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉంటాయని వారికి వివరించడం జరిగింది.కావున ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ నీటి నిల్వలను దోమలకు ఆవాసయోగాలు కాకుండా చికెన్ గున్యా డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ అంటే ప్రాణాంతక వ్యాధులు భారీన పడకుండా తగు జాగ్రత్త వహించాలని వారికి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ వెంకటస్వామి,మహేందర్ డివిజన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం,సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్,మహమ్మద్ యూసుఫ్,ఆర్పీలు స్వర్ణలత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మందమర్రి,ఆగస్టు15(సూర్యరేఖ)**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా,ఉత్తేజంగా జరుపుకుంటున్న విద్యార్థి విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి భారతీయుని హృదయం ఉప్పొంగిపోయే విశిష్ట సందర్భమిది.బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి భారతదేశ స్వేచ్ఛకూ సార్వభౌమాధికారానికీ ప్రతీకగా త్రివర్ణపతాకం ఆవిష్కృతమై నేటితో 78 సంవత్సరాలు పూర్తవుతున్నాయని తెలిపారు. స్వాతంత్ర్యం నా జన్మహక్కని చాటిన లోకమాన్య బాలగంగాధర తిలక్ శాంతి అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ,ఆజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్,చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్,లాంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం.స్వాతంత్ర్య పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్,మహోన్నత తాత్వికుడు,సంస్కర్త,భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు చిరస్మరణీయంగా ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్లు శ్రీవిద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు,సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య,ప్రైమరీ ఇంచార్జి నూకల సునీతా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు**



**చేగుంట,ఆగస్టు15 (సూర్యరేఖ)** చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ హాజరయ్యారు. విద్యార్థుల ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి మాజీ సర్పంచ్ తన సొంత డబ్బులతోనే సుమారు రూ.8500 లను బహూమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులు వార్డ్ మెంబర్స్,కోఆప్షన్ మెంబర్స్ విద్యార్థులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాజీపల్లి పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరణ...




**కొల్చారం,ఆగస్టు15(సూర్య రేఖ):**కొల్చారం మండల పరిధిలోని అప్పాజిపల్లి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాల నిర్వహణకు ఆడియో సౌండ్ సిస్టం లేక ఇబ్బంది కలుగుతుందన్న విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు తెలుపగా గ్రామానికి చెందిన కన్నెబోయిన నర్సింలు తాను చదువుకున్న పాఠశాలకు ఉడత భక్తిగా సౌండ్ సిస్టంని అందించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలుకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ధనరాజ్ తిమ్మక్క పల్లి గోపాల్,చలం యాదగిరి వీరేశం మహేష్ యాదగిరి నర్సింలు ఫహద్ పాషా అశోక్,పాండరి,కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మౌర్యస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజీ రెడ్డి



**మాసాయిపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** మసాయిపేట మండలం రామంతపూర్ ఎన్ హెచ్ 44 లో మౌర్యస్ రెస్టారెంట్ ను శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మౌర్యస్ రెస్టారెంట్,చైర్మన్ కాశబోయిన భాస్కర్ ఆవుల రాజీ రెడ్డిని శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మాసాయిపేట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు,వివిధ సంఘాల నాయకులు,మండల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు,మండల్ యూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్.. కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమ శ్రీనివాస్ గుప్తా**

**రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.బాబుల్ రెడ్డినగర్ జిహెచ్ఎంసి మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త తోపాటు ఆయన అనుచరులకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... పేద,బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.సోమ శ్రీనివాస్ పార్టీలో చేరడంతో బాబుల్ రెడ్డినగర్ లో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.కాంగ్రెస్ తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని,కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు శ్రీనివాస్ గుప్తా తెలుపారు. బీఆర్ఎస్ పార్టీలో ఒంటెద్దు పోకడలు ఎక్కువ కావడంతో కాంగ్రెస్ పార్టీని వీడినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కిషోర్ రవి జగన్ సందీప్ గుప్తా,హనుమంతు మల్లేష్ సురేష్ శ్రీను సాగర్ దినేష్ నవీన్ ప్రకాష్ నర్సింహా వెంకటయ్య రియాజ్,రమేష్,చంద్రకళ లలిత,లు ఉన్నారు.

# ప్రభుత్వ,పార్టీల కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మందమర్రి పట్టణంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**



**మందమర్రి,ఆగస్టు15(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల చిత్రపటాలకు నమస్కరించి స్మరించుకున్నారు. స్వాతంత్రం అంటే కేవలం రాజకీయ స్వాతంత్రం కాదని ప్రజలందరికీ సామాజిక,ఆర్థిక స్వాతంత్రం అని తెలుపుతూ సమైక్య భావనతో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ శశిధర్ రెడ్డి,ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్ రాజేశ్వర్, మున్సిపల్ కార్యాలయంలో తుంగపిండి రాజలింగు జెండా ఆవిష్కరించి ఔట్ సోర్సింగ్ కార్మికులకు సబ్బులు,నూనె పంపిణీ చేశారు. అలాగే మోడల్ పాఠశాలలో సారా తస్నీమ్,పట్టణ మార్కెట్ ప్రాంతంలోని సంజయ్ గాంధీ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి నారాయణ ఐఎన్టియూసి కార్యాలయంలో కాంపెల్లి సమ్మయ్య దేవి భూమయ్య,రామ్ శెట్టి నరేందర్ లు పాల్గొనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంతంలో పట్టణ అధ్యక్షుడు జె రవీందర్,భాజపా ఆధ్వర్యంలో రామ్ టెంకి దుర్గరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మార్త కుమార స్వామి పాల్గొనగా కోలేటి శివ ప్రసాద్ జెండాను ఎగురవేశారు.అలాగే పట్టణ మార్కెట్ లో పట్టణ వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్,ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పసుల వెంకటస్వామి,ప్రజా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు షేక్ అజిముద్దీన్,జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంథని ఇంచార్జ మాయ రమేష్ పట్టణంలోని పాఠశాలల్లో,వాడల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ అధికారిగా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి



**మంచిర్యాల,ఆగస్టు15(సూర్యరేఖ)** జిల్లా ఉత్తమ అధికారిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,టీజీజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి అవార్డు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర సలహాదారులు హర్కు వేణుగోపాల్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తమ అధికారి గడియారం శ్రీహరికి ప్రశంసాపత్రం ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ అధికారి అవార్డు పొందిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరికి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు,కోశాధికారి అనుముల సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తిరుపతి రాంకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్,ప్రశాంత్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి, సన్మానం చేశారు.

## పేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



**రామాయంపేట,ఆగస్టు15(సూర్య రేఖ)**రామాయంపేట మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో,కుల సంఘాలలో పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజనీకుమారి,పోలీసుస్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్,ఎస్ఐ బాలరాజ్,వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజకీయ పార్టీల నాయకులు,బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కుల సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రజనీకుమారి సీఐ వెంకట రాజా గౌడ్ లు మాట్లాడుతూ..ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం చేకూరిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని,భారత దేశం ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల జీవిత,పోరాట గాథలను భారతీయులంతా ముఖ్యంగా దేశ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలు ఒకరినొకరు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల వ్యాప్తంగా నివసించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వతంత్ర సంగ్రామ యోధులను స్మరించుకోవాలి..

**డిఈ రత్నాకర్ రావు**





**రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని విద్యుత్తు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో డిఈ రత్నాకర్ రావు జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రావు మాట్లాడుతూ...దేశ స్వతంత్ర సంగ్రామంలో పోరాటం చేసిన దేశ నాయకులను స్పందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి ఆశయాల కోసం సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గోపి నాగమణి,అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ బాబు,సబ్ ఇంజనీర్ ఏ.భరత్ రెడ్డి,సిబ్బంది మణిరామ్, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద డయాలసిస్ పేషెంట్లకు రెండు నెలల నీడ పెన్షన్ అందజేత

**జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ**



**గోదావరిఖని,ఆగస్టు15(సూర్య రేఖ):** గోదావరిఖని ప్రాంత మాజీ మంత్రి మాతంగి నరసయ్య సతీమణి,దివంగత జోజమ్మ సంవత్సరికం సందర్భంగా నీడ ఆరోగ్యమస్తు పెన్షన్ ద్వారా ఆరుగురు నిరుపేద డయాలసిస్ పేషెంట్లకు రెండు నెలల నీడ పెన్సషన్ ని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ అందజేశారు. ఈ సందర్భంగా మోహిద్ సన్నీ మాట్లాడుతూ..జోజమ్మ ఉపాధ్యాయురాలుగా చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చామని,అలాంటి జోజమ్మ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి పేరుమీద ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్,మోహిద్ సన్నీ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రామాయంపేట,ఆగస్టు15(సూర్య రేఖ)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ విగ్రహం ఎదుట 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని,దేశ భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్,ఆదర్శ్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ అయోధ్య,భరత్ సింగ్,దేవదాస్ స్పందన,జయంతి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ జన్మదినం సందర్భంగా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం




**రామగుండం,ఆగస్టు15(సూర్య రేఖ):**రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ అన్నారు. రామగుండం ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జన్మదినం సందర్భంగా స్థానిక నగరపాలక అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో సుమారు 1000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై జన్మదిన కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు ఎన్ఎస్ యుఐ నాయకులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి పట్టినరోజు వేడుకలు..



**అందోల్,ఆగస్టు15(సూర్యరేఖ)** రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అభిమానులు కుటుంబసభ్యులు సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ వేడుకల్లో జహీరాబాద్ లో వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ హనుమంత్ నిరంజన్,శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఉప్పల్ బబుల్జ్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ



**ఉప్పల్,ఆగస్టు15(సూర్య రేఖ):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ నిర్వహించారు. బబుల్జ్ ప్రైమరీ స్కూల్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ర్యాలీ కొనసాగింది. ఉప్పల్ రింగ్ రోడ్డులో మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ ఏ.చందన ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్ గౌడ్,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ట మహోత్సవం

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు**



**రామాయంపేట,అగస్టు15(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం జమ్లా తండాలో శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల అభివృద్ధి,సంక్షేమం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే అన్ని గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని మరో మూడు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామని,రైతు భరోసా డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో తన సొంత ఖర్చులతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పూజారి హన్మ్య మహారాజ్,సఖివత్ కులియా మహారాజ్,బానోత్ అనిల్,మాలోత్ రాంచందర్ నాయక్,బిక్యా నాయక్,బండారి మహేందర్ రెడ్డి,పాండు నాయక్,బన్సీ నాయక్,అశోక్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ శివ ప్రసాద్ రావు,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు రావుల మధు**



**రామగుండం,ఆగస్టు15(సూర్య రేఖ):** రామగుండం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మోతె రవికాంత్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు రావుల మధు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం రావుల మధు మాట్లాడుతూ..స్వాతంత్రం సాధించడానికి పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను మనం మరువకూడదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా యువతలో దేశభక్తి నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమృత వర్మ మంగ,మేకల సంతోష్ గొప్పి రాంచందర్ నరేష్ ప్రసాద్ మనోజ్ సత్యనారాయణ జాన్సీ మనోజ్ కుంచెం శ్రీకాంత్ మహేష్,శివ చరణ్,ఏకుల సాగర్,బబ్బు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నియోజకవర్గంలో పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్







**బెల్లంపల్లి,ఆగస్టు15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,బెల్లంపల్లి భవిత డిగ్రీ కాలేజ్, కాలటెక్స్,లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఏఎంసి చౌరస్తా వద్ద స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి(కాక),గడ్డం వెంకటస్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహనీయులు త్యాగాలు ఫలితమే భారత దేశ స్వతంత్రం అని తెలిపారు.వారి సేవలను గుర్తు చేసుకోవాలని కోరారు.ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భరతమాత విముక్తి కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు మల్లయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతరి స్వామి బండి రాము కార్యకర్తలు మహిళల నాయకురాలు ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి కోసం పాటుపడదాం..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ)**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15(సూర్యరేఖ)**అసిఎం నగర్ డివిజన్ పరిధిలో రాయల్ స్పిహొటల్ ప్రాంతంలో యాది పహిల్వాన్ పర్యవేక్షణలో 79వ స్వతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ) పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ. దేశసమైక్యత, సమగ్రత,అభివృద్ధి కోసం పాటుపడదమన్నారు.

## ఘనంగా శ్రీశ్లోకద స్కూల్ లో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు..






**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15 (సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలోని శ్రీశ్లోకద స్కూల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఆమీత్ చరన్ పర్యవేక్షణలో 79వ స్వతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల డైరేక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరేక్టర్లు రత్నేష్ జైస్వాల్,ఎం.తిరుమల్ రావు,బి.అన్వేష్,జి.జయ,కోఆర్డినేటర్ మాలతి, తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులను సేవలు మరువరాదు



న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్ళగడ్డ శివబాగ్ ప్రాంతంలోని న్యూజెన్ హైస్కూల్ లో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. దేశ స్వతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయుల సేవలు మరువరాదన్నారు. విద్యార్థుల భవిశ్యత్తును ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దటానికి న్యూజెన్ హై స్కుల్ యాజమాన్యం ఎల్లప్పుడూ పాటుపడుతుందన్నారు.నేటి పోటీ ప్రపంచంలో న్యూజెన్ పాఠశాల కాలానుగుణంగా మారుతున్న సిలబస్ ను అనుసరిస్తూ విద్యార్థుల భవిశ్యత్తును ఉత్తమ శిఖరాన నిలపడం కోసం నిష్ణాతులైన అధ్యపకులచే అహర్నిశలు పాటుపడుతున్నామని తెలిపారు.

# ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో రైతుల కోసం యూట్యూబ్ ఛానల్





ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య

**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్థానికంగా ఉద్యాన రైతులకు శాస్త్రీయ సూచనలు, సలహాలు ఇచ్చేందుకు గాను కళాశాల ఆధ్వర్యంలో యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాల కళాశాలలో జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ...ఉద్యాన పంటలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని ప్రతి ఉద్యాన రైతుకు సలహాలు,సూచనలు ఇవ్వడానికి కళాశాల వాట్సాప్ గ్రూప్ మరియు యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.దీని ద్వారా రైతులకు కాలానుగుణంగా ఏఏ పంటలు వేసుకోవాలి, వాటికొచ్చే తెగుళ్లు,నివారణ గురించి రైతులకు తెలియ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ శంకర్ స్వామి,జె.శ్రీనివాస్,కే భాస్కర్



డాక్టర్ పి. గౌతమి,డాక్టర్ జి.విద్య,బోధన,ఇతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్వాన్ మర్చంట్ సోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15 (సూర్యరేఖ)** కార్వాన్ మర్చంట్ సోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసి,వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు దిగంబర్ గులేకర్,ప్ర.కార్యదర్శి గోదా లక్ష్మికాంత్ యాదవ్,సభ్యులు ప్రేమ్ కుమార్,నాగేందర్,రాము గులేకర్,నాగేష్,రాజేష్,పాండ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేవర వంశీ..




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 15 (సూర్యరేఖ)**కార్వాన్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమ్యూనిటీ హాల్ వద్ద కార్వాన్ యూత్ సోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భాజపా సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ అతిధులుగా కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,లు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి,వందన సమర్పణ గావించారు.

## బెల్లంపల్లి టిఎన్టీయూసీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు టి.మణిరాంసింగ్




**బెల్లంపల్లి,ఆగస్టు15(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ,దాని అనుబంధ కార్మిక సంఘం కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఎన్టియుసి ఆఫీసు ఆవరణలో టిడిపి పట్టణ అధ్యక్షులు టి.మణిరామ్ సింగ్ జాతీయ జెండాను జెండాఆవిష్కరణ చేసి జాతీయ గీతాలపన అనంతరం సీట్లు పంచి వేడుకను ఘనంగా జరిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరూ మహనీయులు త్యాగాలు ఫలితమే భారత దేశ స్వతంత్రమని తెలిపారు.వారి సేవలను గుర్తు చేసుకోవాలని కోరారు. ఆంగ్లయుల పాలన నుండి భారతమాతకి విముక్తి కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బుల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్,గద్దల నారాయణ తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅద్వైత పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు..






**అందోల్,ఆగస్టు15(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా ముత్తంగి శ్రీఅద్వైత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం పటాన్చెరుమండలం ముత్తంగి పరిధిలోని గల శ్రీఅద్వైత పాఠశాలలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల గొప్పతనం వారియొక్క పోరాట స్ఫూర్తిని,వారి త్యాగాల గూర్చి కొనియాడారు.నేడు స్వాతంత్ర భారతదేశంలో స్వతంత్రియులుగా జీవిస్తున్నమంటే ఎందరో మహానుభావుల ప్రాణత్యాగ ఫలమే అని చెప్పుకొచ్చారు.నాటి పోరాటమే..నాడు స్వాతంత్ర సంబరాలుగా చేసుకుంటున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు దేశభక్తి గేయలతో చక్కటి నృత్యాలను,ప్రదర్శనలు పిల్లల తల్లితండ్రులకు అకటుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాదానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు విద్యార్థిని విద్యార్థులు,తల్లి తండ్రులు,పలు యువజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...





**నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజేష్,జాతీయ జెండా ఆవిష్కరించారు.రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తాహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ బాపురెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఏఈ గణేష్,మండల సమైక్య భవనం వద్ద సిసి స్వరూప,కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాంపేట మండల గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,ఆర్ఐలు ప్రీతి, ఈమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,వినయ్,ఏఈవో రమ్య,సొసైటీ సీఈఓ శోభారాణి,కార్యదర్శి నర్సింలు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్ నసీరుద్దీన్,పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు జిల్లాసెక్రటరీ దాత్రిక మారుతి,మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ గరుగుల శ్రీనివాస్ సుధాకర్,సామల మహేష్ సిద్దా గౌడ్ బాగులుగౌడ్ రాజిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు వెండి బహుమతుల ప్రధానం..



**నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండలం రాంపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరికీ తాజా మాజీ సర్పంచ్ జెల్ల రజిత లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో వెండి పతకాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులను చదువులో ప్రోత్సహించే ఉద్దేశంతో వెండి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది.భవిష్యత్తులో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇదేవిధంగా బహుమతుల ప్రధానోత్సవం చేస్తామని తెలిపారు.లక్ష్మణ్ గౌడ్,ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యాయులునరేష్ ఈశ్వరయ్య,అర్జున్, చంద్రకాంత్ కుమారస్వామి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పర్షరాములు గ్రామస్తులు శంకర్ పర్షరాములు సతీష్ వెంకటస్వామి కిష్టాగౌడ్, ధర్మరాజు వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సేవా చేస్తున్న వారిని గౌరవిద్దాం..

రాజేంద్ర ప్రసాద్ జైస్వాల్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15(సూర్యరేఖ)**పురాణ పూల్ సర్కిల్ వద్ద జైస్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ జైస్వాల్ సమాజ్ అధ్యక్షులు,ప్రముఖ సంఘ సేవకులు రాజేంద్రప్రసాద్ జైస్వాల్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి,విధినిర్వహనలో గల మున్సిపల్,పోలీస్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ జైస్వాల్ మాట్లాడుతూ..దేశానికి సేవా చేస్తున్న వారిని గౌరవిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉదయా రాజ్,వినయ్ రాజ్,నరేంద్ర ప్రసాద్, రవిందర్,జితేందర్,మహావీర్,కళ్యాన్,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించిన కార్పొరేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ కార్యాలయం చిల్కానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జండా ఆవిష్కరించారు. డివిజన్లోని బీరప్పగడ్డ లైబ్రరీ వద్ద, సౌత్ ప్రశాంత్ నగర్,ఇందిరానగర్ కాలనీలో, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల,బ్యాంక్ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ,న్యూరామ్ నగర్,చిల్కానగర్ గుట్టపై నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్,సకినాల చందు ఫరీద్ ఏర్పాటు చేసిన జాతీయ జండాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,మహిళలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి కమిటీ సభ్యులు,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ విగ్రహం ఎదుట 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుందని స్వాతంత్రం కోసం అనేకమంది వీరుల ప్రాణాలకు పణంగా పెట్టి పోరాడిన కారణంగా ఈరోజు మనము స్వేచ్ఛా వాయువుల్ని పిలుస్తున్నామన్నారు.స్వాతంత్రాన్ని ప్రపంచంలోనే భారతదేశాన్ని గురువు స్థానంలో ఉంచే విధంగా దేశ ప్రజలు పాటుపడాలని విద్యార్థి పరిషత్ విన్నవించుకుంటుంది.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పౌరులు కూడా బాధ్యతాయుతంగ నడుచుకోవాలని ఏబీవీపీ సమాజానికి విన్నవించుకుంటుంద అలాగే దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరూ కూడా దేశ హితం కోసం,దేశం భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిస్తుంది"అన్నారు.ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్.ఆదర్శ్ ఎస్ఎఫ్ డి కన్వీనర్ అయోధ్య,భరత్ సింగ్,దేవదాస్ స్పందన జయంతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఉప్పల్,ఆగస్టు15(సూర్యరేఖ)** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ డివిజన్ లోని భారత యువజన సంఘం ఇంచార్జి అధ్యక్షులు బజారు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ చైర్మన్,భారత యువజన సంఘం కన్వీనర్ మేకల శివారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేకల శివారెడ్డి మాట్లాడుతూ. ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే స్వాతంత్ర ఫలితం అని పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బ నరసింహారెడ్డి సల్ల రాజిరెడ్డి,కంది కంటిఅశోక్ కుమార్ గౌడ్,సల్ల వీర రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్,జితేందర్ రెడ్డి (పిజెఆర్),బజార్ ప్రేమ్ కుమార్ గౌడ్ ఏ.సూరియాదగిరి,బొమ్మగోని దాస్ గౌడ్ బజార్ రామరాజుగౌడ్,బిక్కు మల్ల అంజయ్య బిక్కుమల్ల రమేష్,సుధాకర్ శెట్టి,చర్ల సుధాకర్ బొంగు రమేష్ గౌడ్,ముష్యం రమేష్,లింగాల ఐలేష్, కె.శ్రవణ్,చంద్రకాంత్,గణేష్,సాయి,దీపక్ బబ్బి చారీ రాము,బజార్ హేమంత్ సాయి రామ్,బింగి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి పునరుద్ధరణకు పనులు ప్రారంభించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)**మండల కేంద్రంలో పురాతన ఆలయం అయినటువంటి పోచమ్మ ఆలయానికి నిజాంపేట వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ పునరుద్ధరణకు నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో పురాతనమైన పోచమ్మ ఆలయానికి గుడి పునరుద్ధరణ నిర్మాణం కోసం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులం కంకణ బద్ధులమై ఆలయ పునః నిర్మానిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ బజార్ రంజిత్ గౌడ్,మావురంరాజు,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,వినయ్ గౌడ్,నవీన్ గౌడ్ ఫాజిల్ నాయిని లక్ష్మణ్ తిరుమల్ ప్రశాంత్ వంశీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాన్ని అందుకున్న డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ..




**నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నిజాంపేట డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,శుక్రవారం ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఆమె వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందించారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలను అందించి ప్రశంస పత్రాన్ని అందుకున్న ఆమెను ప్రజాప్రతినిధులు ఉద్యోగులు రాజకీయ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇదేస్ఫూరితో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తామన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ రమేష్



**బెల్లంపల్లి,ఆగస్టు15(సూర్యరేఖ)** 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,జాతీయ జెండాను ఆవిష్కరించి,దేశభక్తి గీతాల మధ్య జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ,దేశ అభ్యున్నతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామంలో ఘనంగా స్వంతంత్ర దినోత్సవ వేడుకలు..



**అందోల్,ఆగస్టు15(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ సెక్రటరీ జెండాను ఎగరవేసి ఎంతో మంది పోరాట పలితమే అమరవీరుల త్యాగఫలం మనకు స్వంతంత్రం రావటానికి కారణం అని ఉమ్మడి మెదక్ జిల్లా డిసి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ అన్నారు. అలాగే నల్లంపల్లి సొసైటీ ఆఫీస్ వద్దసొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మదన్ గోపాల్ జాతీయ పథకాన్ని ఎగరావేయడం అమరులకు నివాళులు అర్పించారు

# గడిచిన 78 ఏళ్లలో భారతదేశం అనేక రంగాలలో అభివృద్ధి చెందింది

**వ్యవసాయ రంగంలోనూ గణనీయమైన ప్రగతిని సాధించింది..**
**వాతావరణ మార్పుల వల్ల సంభవించే సవాళ్లను సమర్థవంతంగా శాస్త్రవేత్తలు,విద్యార్థులు ఎదుర్కోవాలి..**
**వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..**
**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**





**రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన వేడుకలలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గడిచిన78 ఏళ్లలో భారతదేశం అనేక రంగాలతోపాటు..వ్యవసాయ రంగంలోనూ గణనీయమైన ప్రగతిని సాధించిందని అన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశం స్వయం సమృద్ధిని సాధించడమే కాకుండా.. విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని ఆయన అన్నారు. అలాగే,తెలంగాణ రాష్ట్రం కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతిని సాధించిందని వివరించారు. భారతదేశం 2047 నాటికి వికసిత్ భారత్ గా ఎదగాలన్న లక్ష్యాలను చేరుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన రైజింగ్ తెలంగాణ సాధనలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో వాతావరణ మార్పుల వల్ల సంభవించే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి శాస్త్రవేత్తలు,విద్యార్థులు కీలక బాధ్యతలు నిర్వహించాలని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య పిలుపునుఇచ్చారు. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు ప్రొఫెసర్ జానయ్య తెలిపారు. అదే విధంగా మహిళా విద్యార్థుల కోసం 8 వసతి గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వివరించారు. వచ్చే ఏడాది లోపు కనీసం 3వసతి గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన 10 నెలల్లోనే విశ్వ విద్యాలయంలో గత 14ఏళ్ళుగా ఖాళీగా ఉన్న యూనివర్సిటీ అధికారుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వివరించారు. విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షల కోచింగ్ అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రొఫెసర్ జానయ్య తెలిపారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, విద్యార్థులు,బోధన,బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కోర్టు అవణలో ఆటల పోటీలు నిర్వహించిన న్యాయవాదులు







**పోటీలో గెలిచిన న్యాయవాదులకు బహుమతులు అందించిన బెల్లంపల్లి జడ్జి ముఖేష్**

**బెల్లంపల్లి,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి కోర్టు ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్జి ముఖేష్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ. ఆనాటి స్వతంత్ర దినోత్స గొప్పతనం, మహావీరుల త్యాగాలు ఎందరో మహానుభావుల కృషి ఫలితమే మనం జరుపుకుంటున్న 79వ స్వతంత్ర దినోత్సవం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తిశ్రద్ధలతో ఉండాలని,మన దేశానికి ఎలాంటి ఆపద వచ్చిన మన వంతు సహకారాలు అందించాలని సూచించారు. తల్లిదండ్రులపై ఎంత బాధ్యతగా ఉంటామో దేశం పట్ల అదే గౌరవాన్ని చూపించాలని వారు తెలిపారు. ఇందులో ఏపీపీవ అజయ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు దేశం పట్ల బాధ్యతగా ఉండాలని తెలిసందర్భంగాఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపి కిషన్ ఠాగూర్ చరిత్రలు చదివితే కానీ చేతుల్లో ఆనాటి మహానుభావుల త్యాగాలు తెలియవు,ప్రతి ఒక్కరూ చరిత్రని చదివి అర్థం చేసుకొని రాబోవు తరాలకి స్వతంత్ర దినోత్సవం మహానుభావులు ఎవరు అన్నది తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. తదనంతరం స్వతంత్ర దినోత్సవం పునస్కరించుకొని కోర్టు ఆవరణలో జరిగినటువంటి ఆటల పోటీలకు చేను రవికుమార్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో జెసిజె ముఖేష్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. విజేతలు అనిల్ కుమార్,ఇమ్రాన్, సందీప్,నల్లుల సంగీత,శ్రావణ్ కుమార్,మమత గెలుపొందారు ఇందులో సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# విజన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్





**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రియల్ విజన్ ఇన్ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా బ్లడ్ క్యాంప్,ను ఉప్పల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ బ్లడ్ క్యాంపులో దాదాపు 200 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ విజన్ మేనేజింగ్ డైరెక్టర్స్ బాలాజీ సతీష్,లు మాట్లాడతూ...స్వాతంత్ర దినోత్సవం పండగ రోజున రియల్ విజన్ గ్రూప్, రియల్ విజన్ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడమే కాకుండా ఈ ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలకు,అనాథ ఆశ్రమాలకు,చెవిటి మూగ ఫౌండేషన్లకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఎందుకంటే రియల్ ఎస్టేట్ సంస్థలు ఆర్థిక ఎదుగుదల కోరుకుంటాయకనీ, రియల్ విజన్ గ్రూప్ మాత్రం ఆర్థిక ఎదుగుదలతో పాటు సామాజిక బాధ్యతగా సమాజ పురోభివృద్ధిని కూడా కోరుకునే సంస్థగా కొనియాడారు. రక్తదానం అనేది సహాయం కాదని,అది ఒక జీవితమని తెలిపారు. అంతే కాకుండా వారి దగ్గర ఉన్న మార్కెటింగ్ టీమ్ కూడా మీరు ఇలాంటి ఎన్నో సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ విజన్ గ్రూప్ అధినేతలు ఎల్లా గౌరీపతి రావు,జెక్క బాలాజీ,బి.సతీష్ గౌడ్,ఎల్లా కృష్ణ, మార్కెటింగ్ డైరెక్టర్స్,మార్కెటింగ్ మార్కెటింగ్ సిబ్బంది,ఆఫీస్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. భారతదేశం ఇప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉండగలుగుతుంది. అంటే దానికి కారణం రాజ్యాంగం మాత్రమేనని తెలిపారు. కానీ గడిచిన కొన్ని సంవత్సరాలుగా పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని,రాజ్యాంగ మూలసూత్రాలను దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** సమరయోధుల పోరాటం,అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం స్వాతంత్ర్య దినోత్సవం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు,కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,శ్రీవాణి వెంకట్ రావు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్,గంధం నాగేశ్వర్ రావు,అధికారులు బీఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** సూర్య చంద్రయూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్వామి విగ్రహం వద్ద నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యచంద్ర యూత్ క్లబ్ సభ్యులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సూర్య చంద్రయూత్ క్లబ్ ఎస్.వినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెమలి రవికుమార్ జెండా ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్య చంద్రయూత్ క్లబ్ సభ్యులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో జాతీయ జెండాను ఎగురవేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్, పీజీ.సుదర్శన్, ఉమేష్ గౌడ్,దంతూరి రాజుగౌడ్,నేమలి అనిల్, కోయగూ రబాలరాజ్,ఎస్ వి.కిట్టు,మనోహర్ కాంగ్రెస్ నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రాణి మహా విద్యాలయ పాఠశాలలో ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 15 (సూర్యరేఖ) జియాగూడ డివిజన్ ప్రాంతంలోని ఇంద్రాణి మహా విద్యాలయ పాఠశాల హెచ్ఓడి ఇంద్రాణిఅశోక్ కుమార్ సూచనల మేరకు కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ ఎమ్.మిథిలేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.దివ్య జ్యోతి,ల పర్యవేక్షణలో జియాగూడలోని ఏకే భవన్ లో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలతో పటు పాఠశాల 10 ఇయర్స్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైద్య రత్న జనయేత్రి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ మాజీ ప్రభుత్వ ఉద్యోగి,ఆరోగ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌదీ అరేబియా అజ్మత్ ఖాన్,అతిధులుగా అక్షదీప్ జూనియర్ కళాశాల డైరెక్టర్ అక్రమ్ అలీ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.పాఠశాల విద్యార్థులు స్వతంత్ర్య దినోత్సవ వేడుకలతో పటు పాఠశాల 10 ఇయర్స్ వేడుకలు ఆటపాటలతో




ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రియాంశు శ్రీవాస్తవ్,అకడమిక్ కోఆర్డినేటర్ సింధూజ, ఇంచార్జు శ్వేత,మీనాక్షి, శిరీష,ఆఫీస్ సబార్డినేట్ మిస్టర్ రిజ్వాన్,ఫ్లోర్ ఇంచార్జ్ రవి,టీచర్లు రాధిక మహేశ్వరి సరిత అనసూయ భాగ్యరేఖ, వనిత,ప్రియ రేష్మ స్వర్ణలత ప్రగతి అశ్విని,నర్సింగ్ రావు వీరేందర్ మాన్వి తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నేత వేముల చిన్న



ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ) 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ. స్వాతంత్రం సాధించటం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించారని,వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ రావు,శివ,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగ ఫలితం మన స్వతంత్రం..

మధిర సత్యనారాయణ.



నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు15 (సూర్యరేఖ) జియాగూడ డివిజన్ ఇమాంపుర నవభారత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,ప్ర.కార్యదర్శి వై.జాశ్వంత్ కుమార్,కోశాధికారి ఎం.మహేష్ బాబు,ఉపాధక్షులు జి.వినయ్ కుమార్ లు పాల్గోని జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...ఎందరో మహనీయుల త్యాగ ఫలితంతోనే మనకు స్వతంత్రం రావడానికి కారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జి.మహేందర్ ఎం.సురేందర్,సి.సత్యనారాయణ, సి.శ్రీను ఎం.దర్శన్ ఎ.గౌతమ్ ఎస్.అర్జున్,మహేష్ తదితర భస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాన్ని అందుకున్న అసిస్టెంట్ లైన్మెన్ బాలయ్య..



నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)మండల సెక్షన్ చల్మెడ గ్రామ అసిస్టెంట్ లైన్మెన్ బాలయ్య,కు ఉత్తమ సేవలందించినందుకు 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ సర్కిల్ విద్యుత్ ఎస్సీ నారాయణ నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.విద్యుత్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ప్రశంస పత్రాన్ని అందుకున్న బాలయ్యకు తోటి ఉద్యోగులు స్నేహితులు అభినందించారు.

## కల్వకుంటలో పారిశుద్ధ కార్మికులకు సన్మానం..



నిజాంపేట,ఆగస్టు15(సూర్యరేఖ)మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం గ్రామ స్పెషల్ అధికారి బిక్షపతి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు.జండా కార్యక్రమం అనంతరం గ్రామ పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించారు. గ్రామంలో గ్రామస్తులంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు సేవలందిస్తున్న పారిశుద్ధ కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.మునుముందు వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



రాజేంద్రనగర్, ఆగస్టు 15 (సూర్యరేఖ) స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ బంజా రాహిల్స్ లోని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధాక్షు లు సామ భూపాల్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు,తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.

## స్టైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కార్పోరేటర్ శాంతిసాయి జన్ శేఖర్

ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ) ఉప్పల్ నియోజకవర్గం నాచారం 6వ డివిజన్ లోని రాహుల్ గాంధీనగర్ లో స్వచ్ఛంద సంస్థ స్టైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ హాజరై స్థానిక బస్తి పిల్లలకు స్వీట్స్, స్టేషనరీ,75 మంది పేద మహిళలకు చీరలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్టైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ వారు కార్పొరేటర్ కి,బస్తీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రెసిడెంట్ గ్రేస్,జనరల్ సెక్రటరీ గంగారపు సత్యపాల్, ట్రెజరర్ లాజరస్,అడ్వైజర్ సాంసన్,మేరీ,అడ్వైజర్ గీత,బస్తీ లీడర్స్ లోకేష్ రాంబాబు,బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ) నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ క్రిడలశాఖ యువజన సర్వీస్ శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి,కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ. యోగేష్ గౌతమ్ జిల్లా అధికారులు హాజరయ్యారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి ప్రసంగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరువు పీడిత ప్రాంతాలైన నారాయణ పేట,కోడంగల్ నియోజకవర్గాల్లోని లక్షాఎకరాల ఆయకట్టుకు సాగునీరు,త్రాగునీరు అందించేందుకు నారాయణపేట- కోడంగల్ ఎత్తిపోతల పథకంను రూ. 2,945 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని..వివిధ పనులుపురో గతిలో ఉన్నాయనీ అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ లోనాలుగు కీలక అంశాలు ఉన్నాయని అన్నారు.పేదల సంక్షేమం,సమగ్ర పాలశసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలుచర్యలు చేపట్టిందన్నారు.తెలంగాణ సమగ్రాభివృద్ధి బ్లూకి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ,గ్రీన్ ఎనర్జీ పాలసీ,ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు.ఈ విజన్ డాక్యు మెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత,ఇది తెలంగాణ రూపురే ఖలనే మార్చేస్తుందనీ చెప్పారు.

# మా తాండాకు రోడ్డు వేయండి..

**వర్షానికి కుంగిపోయి,గుంతల మయంగా మారిన మట్టిరోడు..**

నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ)నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని జి.బండ తండా వాసులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... రహదారి నుండి కిలోమీటర్ పొడవు గల మాజి. బండ తాండా గ్రామానికి కాలినడకన వెళ్లాలంటే కష్టంగా ఉందని,రోడ్డుకు ఇరువైపులా పంట పొలాలు ఎత్తుగా ఉన్నందున పంట పొలాల నుండి వచ్చిన నీళ్లు మట్టిరోడ్డుపై వెళ్తున్నసందర్భంలో రోడ్డు కుంగి పోయి నడవడానికి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడి. గుంతలు బురదమయంగా మారిందని తెలిపారు. సర్పంచులు లేనిఈసమయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాతాండాలో పర్యవేక్షించి



రోడ్డు మరమ్మతులు చేపట్టాలని తాండ వాసులు కోరారు.ఈ కార్యక్రమంలో వల్య నాయక్, దశరథ సిద్దు,మోహన్,రమేష్,గోవిందులు తెలిపారు.

## శివరాంపల్లిలోని షెల్టర్ ఫర్ అర్బన్ హెూమ్ లెస్ కేంద్రంలో 79వ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..




రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ) 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శివరాంపల్లిలోని షెల్టర్ ఫర్ అర్బన్ హెూమ్ లెస్ కేంద్రంలో గ్రేస్ స్వచంద సంస్థ అధ్యక్షురాలు కుమారి అబ్దేషి సదాలక్ష్మి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షెల్టర్ మేనేజర్ ప్రవళిక,కేర్ గివెర్స్ వెంకటేష్ మరియమ్మ,షెల్టర్ రెసిడెంట్స్ స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న దేశస్థులు..



రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ) 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ లోని చిన్నారులు త్రివిక్రమా శర్మ, శ్రీస్వరూప శర్మ, సూర్య వంశ్ శర్మ త్రివర్ణ పతాకం రంగుల దుస్తులను ధరించి పంద్రాగస్టు పండుగను జరుపుకున్నారు.





సూర్య తెలుగు దినపత్రిక



# రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ అద్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రామంతపూర్ రాజీవ్ గాంధీబొమ్మ దగ్గర మందముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగిరెడ్డి,మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్ల శ్రీకాంత్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలీల్ భాషా రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గరిక సుధాకర్ రామంతపూర్ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి రెడ్డి,రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూస సత్తయ్య,బెస్త భాస్కర్,రామంతపూర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్మత్ భాషా,ముత్యాల జంగయ్య, భాస్కర్,సీమ కళ్ళ జంగయ్య,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ తోట శంకర్ సచిన్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్,ఉప్పల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి,మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ నయీమ్ మొహమ్మద్ జిల్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ పూస బాలరాజ్,కేబుల్ అశోక్, సాయి చింటూ,సూరి ఐకాన్ మధు,సుధాకర్, బాలు, సాయి,మహిళా కాంగ్రెస్ నాయకులు మెంగా శోభ, అంబికా లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల జీవితగాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకోవాలి..

**సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం**
**జాతీయ జెండాలను ఆవిష్కరించిన**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)**స్వాతంత్ర్య సమరయోధుల జీవితగాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో తోపాటు బాబుల్ రెడ్డినగర్,గణేష్ నగర్,కాటేదాన్,ప్రేమావతి పేట్,దుర్గానగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చినసత్యం,అహింస,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డు వంటి పథకాలు అర్హులైన అందరికీ అందేలా చూస్తామని హామీఇచ్చారు.అనంతరం మార్బ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత లివర్ హెల్త్ చెకప్ క్యాంప్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్ ధనుంజయ,లలిత్ నందా,శ్రీకాంత్ ముదిరాజ్ రమాదేవి యాదమ్మ యాదవ్ లక్ష్మారెడ్డి రగడంపల్లి శ్రవణ్,ముజామిల్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పరడే మైదానంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పశుసంవర్ధక మత్స్యయువ జనక్రీడా సర్వీసులశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా79 వస్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య యువజన క్రీడా సర్వీసుల శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఎంతోమంది త్యాగధనుల ప్రాణత్యాగాల వల్లసిద్ధించిన స్వాతంత్రం నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి పరిపాలన సాగిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వం అమలు చేసిన ఆరు పథకాల వల్ల ప్రజలకు ఎంతో లబ్ధిచేకూరిందని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగధర్మంలో ఉత్తమసేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎమ్మెల్యే చిట్టెం పరిణికారెడ్డి,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ఎస్.పి.యోగేష్ గౌతమ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,మార్కెటింగ్ చైర్మ న్ శివారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్,అదనపు ఎస్పీ. ఎండి రియాజ్ హుల్ హక్,డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్,జిల్లా అధికారులు పరేడ్ కమాండ ర్ ఆర్ఐ నరసింహ,సీఐలు,ఎస్సైలు, ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మణికొండ,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్ళు,పార్టీ అభిమానులు,కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయంలో,పంచవటి కాలనీలో శివాజీనగర్ కమ్యూనిటీ హాలులో,వివిధ ప్రాంతాల్లో పతాక ఆవిష్కరణ వేడుకలలో పాల్గొన్నారు.అనంతరం స్థానిక మర్రిచెట్టు కూడలిలో పార్టీ తరపున పతాక ఆవిష్కరణ చేశారు.

## ఘనంగా 79 గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 79వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజేంద్రనగర్ చౌరస్తా లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల కు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేసి,జెండా వందనం చేశారు.జాతీయ గీతం ఆల పించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...భారతదేశం ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని,యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో మన దేశం అగ్రగామిగా నిలిచిందని అన్నారు.

## ఉప్పల్ డివిజన్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు15 (సూర్యరేఖ)** స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్లో పలు కాలనీలలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.వార్డ్ ఆఫీస్ భరత్ నగర్,భరత్ నగర్ మాల్ మైసమ్మ టెంపుల్,కచ్చేరి స్కూల్ కుమ్మరి బస్తి,గణేష్ నగర్ చర్చ్,భరత్ నగర్ ఫేస్-2,శేషసాయి నగర్,మల్లికార్జున్ నగర్,సౌత్ స్వరూప్ నగర్, డీసీఎం అడ్డ నల్లచెరువు కట్ట,వెంకటేశ్వర కాలనీ నల్ల పోచమ్మ గుడి,శాంతినగర్ కమిటీ హాల్,సత్యానగర్ కమ్యూనిటీ హాల్,సాయిరాం కాలనీ కమ్యూనిటీ హాల్ సాయిబాబాకాలనీ న్యూవిజయ పురికాలనీ విజయపురి కాలనీ,హనుమ సాయినగర్ తదితర కాలనీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**నారాయణపేట, ఆగస్టు15 (సూర్య రేఖ)** నారాయణపేట జిల్లా, ధన్వాడ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం దగ్గర నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ...భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు వారి త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. వారికి జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సందచిన్న నరసింహులు ముదిరాజ్ గుండ్లకుంట నర్సింలు,వల్కేఆనంద ముదిరాజ్,నీరటి అశోక్ ముదిరాజ్ నీరటి వెంకటయ్య ముదిరాజ్,నీరటి శ్రీశైలం ముదిరాజ్,నీరటి బాబా ముదిరాజ్,నీరటి ఉషనప్ప,ఎలిగండ్ల పెంటప్ప,ఎలిగండ్ల వెంకటేష్, టప్ప కృష్ణయ్య ముదిరాజ్,గువ్వలపల్లి వెంకట రాములు ముదిరాజ్,గుండ్లకుంట వెంకటన్న ముదిరాజ్,నీరటివిష్ణు ముదిరాజ్,నీరటి చరన్ దాస్ ముదిరాజ్ నీరటి మల్లేష్ ముదిరాజ్,నీరటి లక్ష్మయ్య ముదిరాజ్,నీరటిబాల రాజ్ వల్కేసాయినీరటి సహస్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నర్వ ఉన్నత పాఠశాలకు అపూర్వ విద్యార్థులు ప్రింటర్ వితరణ..



**నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజకవర్గం,నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్వ గ్రామంలో 2010-11 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తి చేసుకున్న అపూర్వ విద్యార్థులు రూ.23వేలు విలువైన ప్రింటర్ ను పాఠశాలకు విరాళంగా వితరణ చేశారు.అందులో భాగంగా 79వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గోడల హరీష్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం ప్రధానోపాధ్యాయులు పి.మధుసూదన్ కి గుర్తింపుగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రింటర్ అవసరమని,కోరిన వెంటనే బహూకరించిన 2010-11 పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామస్తులు,వారు చూపిస్తున్న ఆదరాభిమానాలు,మా విద్యార్థుల చదువుకు ఇస్తున్న ప్రోత్సాహం మరువ లేనిదని అన్నారు.విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకొని తాము చదువుకున్న పాఠశాలకు,గ్రామానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వార్డు జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్..

**నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ)**విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన ఊట్కూర్ ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జగదీశ్వర్ రెడ్డి ఊట్కూరు ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా పని చేస్తూ ఈనెల 13న మద్యం సేవించి విధులకు హాజరు కావడమే కాక, హాస్టల్ పనివారిని విద్యార్థులను తిడుతూ, ప్రవర్తించడం పట్ల వారి ఫిర్యాదు మేరకు పరిశీలించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.జగదీశ్వర్ రెడ్డి స్థానంలో ఎస్.వెంకటేశం ప్రభుత్వ ఎస్సీ.బాలుర హాస్టల్ మద్దూర్కు ఇంచార్జ్ గా నియమించారు.

# శివరాంపల్లి సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివరాంపల్లి సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సమితి పెంద్యాల చంద్రమోహన్ హాజరై జ్యోతి ప్రజలను చేసి వేడుకను ప్రారంభించారు. ప్రధానచార్యులు కావలి శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆఫ్ లైన్స్ క్లబ్ 320 బి.రాజేష్ కేడియా రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యాదగిరి సమితి ఉపాధ్యక్షులు సదాల చంద్రారెడ్డి,కోశాధికారి సంతోష్ కుమార్,కమిటీ కార్యదర్శి గొట్టే అనిల్ కమిటీ సభ్యులు గుమ్మడి మోహన్ రెడ్డి సుప్రజ కావలి శారద,ఇతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శ్రీరామ్,శ్రీధర్,పూర్వ విద్యార్థులు ఆచార్య బృందం పోషకులు పాల్గొన్నారు. అనంతరం రాకేష్ కేడియా ప్రీ ప్రైమరీ ప్లే గ్రౌండ్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం విద్యార్థుల ఉపన్యాసాలు ప్రదర్శనలు ప్రీ ప్రైమరీ విద్యార్థుల విద్యా ప్రదర్శనలు వచ్చిన అతిధులందరినీ అలరించాయి.

## ఉప్పర్ పల్లి పీఆర్ ప్యాలెస్ లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి పిఆర్ ప్యాలెస్ సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భవాని హైస్కూల్ ప్రిన్సిపల్ యాదగిరి చేతులమీదుగా ఘనంగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో దర్శన్ ముదిరాజ్,రవీందర్ గౌడ్,సుధాకర్ రెడ్డి,విజయ్ యాదవ్, సాయి రమేష్, సిహెచ్ సుధాకర్ రెడ్డి,జయప్రకాశ్ రెడ్డి శశిధర్, చంద్రగౌడ్ చంద్రశేఖర్ రెడ్డి,ఓం ప్రకాష్,మహేష్,అభిలాష్ యాదవ్,చరణ్ గౌడ్ అరుణ్, సురేష్ ధ్రువిన్,పసుపుల,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నవరా మురళీధర్ రెడ్డి,వల్లూరి శ్రీనివాస్,డి.చరణ్,ఆడికే హర్ష,రాఘవేంద్ర రెడ్డి,ఆటో జానీ,వినయ్ రెడ్డి,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఓపీఏ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం..





**మణికొండ,ఆగస్టు15 (సూర్యరేఖ)** శ్రావణమాస వేడుకలను మణికొండలో ఏవీఓపీఏ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఏవీఓపీఏ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణికొండలో శివాలయంలో శుక్రవారం మహిళలు అందరు కలిసి సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని పుప్పాలగూడలోని కొండ మీది శివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండలోని 200 మందికిపైగా మహిళలు పాల్గొన్నారు.ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా ఆర్యవైశ్య మహిళలందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ శ్రావణ మాసంలో శుక్రవారం సహస్రనామాల తో కుంకుమార్చన జరగడం వలన ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఆర్థికంగా అష్ట,ఐశ్వర్యాలతో,సుఖసంతోషాలతో ఉండేలా వరలక్ష్మి వ్రతంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం కృపను పొందుతారు అన్న నమ్మకంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయంలో ఉన్న కాశీ అన్నపూర్ణ దేవిని అలంకరించి,సహస్రనామాలు పటించి,కుంకుమార్చన శాస్త్రోక్తకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి,చైతన్య, దేవిప్రియ,స్వప్న,సంతోష,మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి,సినిమా నటి ఆయేషా పటేల్,మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు అందరికీ అన్నప్రసాదం ఏర్పాట్లు చేశారు.

## భూపాల్ నగర్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను అత్తాపూర్ డివిజన్ భూపాల్ నగర్ లో రాజేంద్రనగర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జెండాను ఎగురవేశారు.బస్తీలో ఉన్న చదువుకున్న పిల్లలకు పుస్తకాలు పెన్సిళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు గొంది ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.రవీందర్ కుమార్,అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సులిగే మహేందర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పుప్పాల కృష్ణమూర్తి,విజయ్ గౌడ్,శ్రీరామ్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

## వీఆర్ 4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**మణికొండ, ఆగస్టు15 (సూర్యరేఖ)** స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయక్ పర్యవేక్షణలో నెక్నాంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనీష్ పర్యవేక్షణలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులను ప్రోత్సాహపరచడానికి గాను వారికి వ్రాత పోటీ పరీక్షలు నిర్వహించి ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానం సాధించిన అన్ని తరగతులకు చెందిన విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జెండా పండుగ జరుపుకొని విజేతలకు రాత పుస్తకాలను,వస్తువులను బహుమతి రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు,ట్రస్టు సభ్యులు నిర్మల్ చాంద్ గోలేచా,దిలీప్ కక్కడ్,తబ్రేజ్ హుస్సేన్ మోహన్, నరోత్తంలతో పాటు మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్,మాజీ కౌన్సిలర్లు పద్మారావు,సంఘం కిరణ్,పురుషోత్తం స్థానిక నాయకులు కుంబగల్ల ధనరాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై రామ్ సంఘం ఆధ్వర్యంలో ప్రేమావతిపేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** జై భీమ్ జై రామ్ సంఘం ఆధ్వర్యంలో ప్రేమావతి పేట్ లో 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎడ్లకాడి సరస్వతి పూజ నిర్వహించగా బస్తీ ఆసుపత్రి సీనియర్ స్టాఫ్ నర్స్ పద్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం కార్యవర్గ సభ్యులు గోల్కొండ రత్నం,గోల్కొండ ఉపేందర్ లేవిరాజు బైండ్ల మోజెస్,ఎడ్లకాడి చంద్ర శేకర్,బర్ల సుమన్ కవ్వగూడెంగౌతమ్ జనార్దన్ గోల్కొండ సునంద ఎడ్లకాడి అనురాధ జయశ్రీ బండారి శివరాణి ధోర్క,కోరని శోభ,ఎరుకలి దేవమ్మ,మానుక సుజాత,డి.బాలమణి,తోట్ల కిష్టమ్మ కాసారం మహేష్ ఎరుకలి నవీన్,గడ్డం చింటు జైరామ్ కె.సూరి నర్సింగ్,డి.కృష్ణ,చేవెళ్ల రాజు,ఆగపల్లి నర్సింహ్మా,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందేవరకు పోరాటం ఆగదు

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్**



**నారాయణపేట,ఆగస్టు15(సూర్యరేఖ)** మక్తల్-నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలిపారు.శుక్రవారం భూ,నిర్వాసితుల రిలే దీక్షలు 31వ, రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన ఈ దీక్షలను ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం పంతానికి పోయి భూనిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే,ఈ ఉద్యమం తీవ్రతరం అవుతుందని గోపాల్ హెచ్చరించారు.భువనగిరి గంధ మల్లలో 24 లక్షలు,ముఖ్యమంత్రి నియోజకవర్గం లగచర్లలో 20 లక్షలు పరిహారం అందిస్తూ ఒకరికి ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు తదితర బెనిఫిట్స్ కలగజేస్తున్న ప్రభుత్వం నారాయణపేట జిల్లా వాసుల పైన ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నెల రోజులకు పైగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ నారాయణపేట మండల కార్యదర్శి కొల్లంపల్లి అలీ మాట్లాడుతూ...భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.భూనిర్వాసితులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.అంతకుముందు భూనిర్వాసితుల శిబిరం ముందు 79 వ,స్వాతంత్ర దినోత్సవం పుర స్కరించుకొని భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు మశ్చేంధర్ జెండా విష్కరణ చేశారు.ఈ జెండాఆవిష్కరణలో భూనిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజు,నాయకులు కుర్వ హన్మంతు లక్ష్మీ కాంత్,సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాంఎస్ఎఫ్ఐ నాయకులు నరహరి పవన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)**స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రేమావతిపేటలోని బీజేపీ కార్యాలయంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సురేష్ ముదిరాజ్ భవాని దాస్,నరోత్తం రెడ్డి,ఎడ్లకాడి రవి,విశ్వనాథ్ సాగర్,పుస్తకాల మురళి,నెల్లుట్ల జగన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





**మహాత్ముల ఆశయాలను కొనసాగించాలి..**
**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రేమావతి పేట్ కెన్ వర్త్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,తో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలర్పించిన మహానుభావులను స్మరించుకుంటూ ఎందరో మహానుభావాల త్యాగఫలితం స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ అందాలని నాడు స్వాతంత్రం కోసం పోరాడిన మహానీయులు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహాత్ముల ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.



స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస శాంతి సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్స్ సొసైటీ కమిటీ సభ్యులు డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి





**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఏరియా జిఎం జి దేవేందర్**

**మందమర్రి,ఆగస్టు15(సూర్యరేఖ)** సింగరేణిలో సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించి,తమ కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వహిస్తూ మనకన్న తల్లిలాంటి "సింగరేణి మాత" పురోభివృద్ధికి అందరూ కృషి చేస్తూ మన ఏరియాని లాభాల బాటలో నడపడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్,ఏరియా సేవ అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ..ముందుగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయులుగా మనం ఎంతో గర్వ పడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మన సింగరేణి సంస్థ కూడా ఇంత వరకు అనేక ఒడిదుడుకులు అధిగమించి ఇప్పుడు స్థిరత్వంతో ముందుకు అడుగు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గత 11 సంవత్సరాల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా వృద్ధిని సాధిస్తూ మహారత్న కంపెనీలకు ధీటుగా నిలుస్తుందని అన్నారు. ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వీరికి ప్రశంసాపత్రం బహుమతులు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్ కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్,సివిల్ ఎస్ఈ రాము,సీనియర్ పిఓ శంకర్,జిఎం కార్యాలయ సీనియర్ అధికారులు యూనియన్ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.





## అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణగౌడ్ ను సన్మానించిన లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ అసోసియేషన్

**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** భారీ వర్షాలు ప్రకృతి విపత్తుల సందర్భంలో అత్తాపూర్ పరిసర ప్రాంతాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కోసం ఆ శాఖ అందించిన సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణ గౌడ్ కు ఘనంగా సన్మానించారు.





## లక్ష్మీగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రాష్ట్ర బిజెపి నాయకులు అడికే రాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నవతేజ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉప్పల్,ఆగస్టు15(సూర్య రేఖ):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామంతాపూర్ డివిజన్లోని గాంధీనగర్ ఇందిరానగర్, ఓల్డ్ రామంతాపూర్,యాదయ్య హోటల్,వివేకనగర్ కాలనీలలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,పిసిసి ప్రతినిధి మొహమ్మద్ తౌఫిక్ తో కలిసి జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్,బొడ్డు బాలయ్య యాదవ్,మహమ్మద్ అతిక్,సురేష్ యాదవ్,బన్నీ యాదవ్,మొగిలి లింగం లఘు,సాని శ్రీనివాస్ గౌడ్,పప్పు గంగాధర్ రమేష్ బిక్షపతి నరసింహ వెంకటేష్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి తోట శంకర్,ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ నయీమ్,మహమ్మద్ అబ్దుల్,మతిన్,మమ్మద్ నయీమ్,మున్నా,ఐకాన్ సూరి మధు బాలు నవీన్ మహమ్మద్ మొసిన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఆగస్టు15(సూర్య రేఖ):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గాంధీభవన్లో ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి గడ్డం రవికుమార్,రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు,ఏ.బ్లాక్ అధ్యక్షులు సురివి మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ప్రత్యేకంగా కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెల్మెట్ లేనివారికి అవగాహన కల్పిస్తూ హెల్మెట్లు పంపిణీ చేసిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు



**ఉప్పల్,ఆగస్టు15(సూర్య రేఖ):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేకుండా రోడ్డుపై ప్రయాణించు ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల,ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించి వారికి ఉచితంగా సుమారు 50 హెల్మెట్లు ఉప్పల్ రింగ్ రోడ్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు,బబ్యా నాయక్,మల్లేష్ సిబ్బంది,హైకోర్టు న్యాయవాది సురేష్ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ఆర్మీ జవాన్ ను సన్మానించిన ఏమాజి**

**బెల్లంపల్లి,ఆగస్టు15(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాంజీ గోండు ఆవాసంలో విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన సువర్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్మీ జవాన్ ను ఏమాజీ సన్మానించారు. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని చైనా బార్డర్ లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న బి.పృథ్వీరాజ్,ఆయన సతీమణిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ..ఆయన దేశం కోసం చేస్తున్న త్యాగాలను కొనియాడారు.తన కుటుంబ సభ్యులను వదిలి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రక్తం గడ్డ కట్టే చలిలో సైతం విధులు నిర్వహిస్తూ దేశాన్ని కాపాడుతూ మనల్ని రక్షించడం చాలా గొప్ప విషయం అన్నారు.అనేక మంది త్యాగ ధనుల వల్ల వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ జవాన్లకు రుణపడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్ యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్,మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు శీతల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేత



**రామాయంపేట,ఆగస్టు15(సూర్య రేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్,వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన యువకులకు స్పాన్సర్లు శుక్రవారం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించిన దాతలు మాట్లాడుతూ. యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు.విద్యార్థులు,యువకులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రానించి ఉన్నత శిఖరాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.తాము నిర్వహించిన పోటీల్లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గ్రామస్థాయిలోనే కాకుండా మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో యువకులు రాణించాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులతో పాటు నగదు అందజేశారు.

## 40 మంది పారిశుద్ధ కార్మికుల కు శాలువాలతో సన్మానం



**నారాయణపేట,ఆగస్టు15 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో 79వస్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దామరగిద్ద లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కానుకుర్తి,విఠ లాపూర్,పులిగుండం,గడిమునుకానుపల్లి, గత్పా,గ్రామాలలో పని చేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సరుకులు,రగ్గులు,శాలువాతో సన్మానించడం జరిగింది.గ్రామాలు శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలక ముకాబట్టి వారి సేవలను గుర్తించి లైన్స్ క్లబ్ వారిచే వారిని సన్మానించడం జరిగింది.దాదాపు40 మంది పారిశుధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను కొనియాడం జరిగింది.రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామంలో గల పారిశుధ్య కార్మికులను సన్మానించడం జరుగుతుందని,లైన్స్ క్లబ్ అధ్యక్షులు శీలం బాసిరెడ్డి తెలియజేశారు.కార్యక్రమంలో కార్యదర్శి అశోక్,లైన్స్ క్లబ్ సభ్యులు నారాయణపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు సరిత హరినారాయణ,లైన్స్ క్లబ్ సభ్యులు రవికుమార్ గౌడ్,భీమయ్యగౌడ్, తిప్పన్న,కంకిరెడ్డి,నరసప్ప,వెంకట్రెడ్డి,తమ్మలి వెంకట్ రాములు,సుభాష్,లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామాయంపేట,ఆగస్టు15(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ పార్టీ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నె ప్రవీణ్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,పట్టణ ఉపాధ్యక్షులు కన్నాపురం యాదగిరి గౌడ్,సీనియర్ నాయకులు శ్రీరాం ముత్తయ్య,వెలుముల రమేష్,శంకర్ గౌడ్,బాసం అనిల్,నాగరాజు,నరేందర్ చారి,కన్నయ్య,సంతోష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిషనర్ జెండా ఎగరవేయడం పట్ల ఆగ్రహం



**రామాయంపేట,ఆగస్టు15(సూర్య రేఖ)** రామయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ శుక్రవారం జాతీయ జెండా ఎగరవేయడం పట్ల గ్రామస్తులు వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం గ్రామస్తులు అందరు కలిసి ఎనిమిదిన్నర గంటల తర్వాత జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు.కానీ రామాయంపేట మున్సిపల్ కమిషనర్ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వచ్చి అంతకంటే ముందే జెండా ఎగరవేసి వెళ్లిపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా కనీసం 10 మంది కూడా రాకుండా జెండా ఎగురవేస్తారని ప్రశ్నించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

## ఎల్లారెడ్డి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి,ఆగస్టు15(సూర్య రేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శానిటేషన్ విభాగంలో ఉత్తమ సేవలందిస్తున్న 63 మంది పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే మదన్ మోహన్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి అభినందన పత్రాలు,కొత్త యూనిఫాంలు అందజేశారు.పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించిన ఎమ్మెల్యే మదన్ మోహన్,వారు భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి,ఎల్లారెడ్డి నియోజకవర్గాని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు.కార్యక్రమంలో కార్మికులతో శ్రద్ధగా విధులు నిర్వహించేందుకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.శానిటేషన్ కార్మికుల సేవలను గుర్తించి ఈ విధంగా గౌరవించడం ప్రజాప్రతినిధుల సానుకూల దృక్పథాన్ని సూచిస్తుందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

## సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టు లు పాటు పడాలి..

**నారాయణపేట జిల్లాఎస్పీ,యోగేష్ గౌతమ్.**
**టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం.**
**జిల్లా అధ్యక్షులు కోయిల కొండ నా రాయణరెడ్డి.**



**నారాయణపేట,ఆగస్టు15 (సూర్యరేఖ)** సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం పాటుపడాలని ఎస్పీ యోగేష్ గౌతం సూచించారు. శుక్ర వారం స్థానిక కార్యాలయంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో రూపొందించిన యూనియన్ ఐడెంటిటీ కార్డులను ఎస్పీ.చేతుల మీదుగా యూనియన్ నాయకులు ఆవిష్కరింపజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగ వార్తల విశ్లే షణ ఉండాలన్నారు.జిల్లా అధ్యక్షులు కోయిల కొండ నారాయణరెడ్డి మాట్లాడుతూ...ఇప్పటికే తమ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్య ప్రొసీడింగ్ జారీ చే యించడం జరిగిందని, జర్నలిస్టుల హక్కులు,సమస్యల సాధన కోసం తమయూనియన్ ఎల్లప్పుడు ముం దుంటుందన్నారు.ఇలా జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ సాధించిన ఘనత తమ యూనియన్ కే దక్కుతుందన్నారు. త్వరలోనే తమ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేస్తామన్నారు.కార్యక్రమంలో సంజీవ ప్రకాష్,రాజేష్,నక్క శ్రీనివాస్ రఘుగనప యాదగిరి ప్రవీణ్ నర్సింలు శ్రీనివాస్ మహమ్మ ద్,తఖి, నరసింహ,సులిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు...

**ఆనంద్ కుమార్ గౌడ్**



**నాంపల్లి,ఆగస్టు15(సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెట్టు నటరాజ్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ సిహెఛ్.ఆనంద్ కుమార్ గౌడ్ ను అధ్యక్షులు మెట్టు నటరాజ్ శాలువాతో సత్కరించారు.అనంతరం ఆనంద్ కుమార్ గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగిపోయి,కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ ల నాయకులు,కార్యకర్తలు,తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డినగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)**దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో బొడ్రాయి వద్ద బస్తీ ప్రముఖులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించారు.అలాగే విద్యానికేతన్ హైస్కూల్లో జాతీయ జెండాను ఎగురవేసి పురోగతి సాధించి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థి విద్యార్థులకు విద్యానికేతన్ హైస్కూల్ 2024-2025లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు చిరు సత్కారాకారం చేశారు.600 మార్కులకు గాను 574 మార్కులు సాధించిన మన్సి వర్మకు రూ.10 వేలు,569 మార్కులు సాధించిన కే.శ్రీవల్లికి రూ.5 వేలు అన్నపూర్ణ సిద్ధార్థ విశ్వకర్మ కోమల్ కుమారిలకు రూ.5వేలు అప్మిత వైష్ణవి సంధ్య మహా లక్ష్మి,సమీక్షా,సంధ్య బిరదర్ సీహెచ్ నరేష్,ఏ. సిద్ధార్థలకు రూ.2500 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్,బస్తీ ప్రముకులు పోతురాజు మల్లేష్ లక్ష్మణ్ కార్తీక్ సింహాద్రి అనిల్ మల్లేష్ సెంట్రింగ్ శంకర్ శేఖర్ శర్మ,జి సునీల్,జక్కంపల్లి వెంకటయ్య బాలరాజు ఆనంద్ అంగత్ రాజ్ కుమార్,రామ కృష్ణ సన్నీ రెనాల్ట్,రిషి,బస్తీ యువకులు జ్యోతి మోడల్ స్కూల్ బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత వరి పరిశోధన సంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..




**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ లోని భారత వరి పరిశోధన సంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐఐఆర్ సంస్థలలో డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం. సుందరం జాతీయ జెండా ఎగురవేశారు.

## కృష్ణవేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి
కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

**గోదావరిఖని :** గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని కృష్ణవేణి పాఠశాలలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల ను సమర్పించి తరంతరం జాతీయ పతాకమును ఎగరవేయడం జరిగినది. డైరెక్టర్ శ్రీ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా కృష్ణవేణి సంస్థలలో ఏ ఐ టెక్నాలజీ విజయవంతంగా సాగుతున్నందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది. తరగతి వారీగా విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు ఉపన్యాసాలు కూడా ఇవ్వడం జరిగినది మరియు విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలో కూడా పాల్గొనడం జరిగినది.విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో దేశభక్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైదర్ గూడలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)**79వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ పార్టీల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ బస్తీలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,బిజెపి పార్టీ నాయకులు ఎన్.మల్లారెడ్డి ఎం.కొమురయ్య,వివిధ పార్టీల నాయకులు రాజ్ కుమార్ ఎస్.రవీందర్ ఎ.కృష్ణరెడ్డి నరేందర్,జయంత్ రావు, జయనంద్ రెడ్డి,ఎన్. రమేష్,ఎస్.విజయ్ కుమార్,తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్యం లభించడానికి కారణమైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడవాలని నేతలు పేర్కొన్నారు.

# ఘనంగా ఈద్దమ్మ పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణం




**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేల్ గ్రామంలోని పురాతన ఈదమ్మ,పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణ పనులను శుక్రవారం రాజు పంతులు ఆధ్వర్యంలో ఘనంగా జిర్నోధారణ కార్యక్రమం,హెూమం,ప్రత్యేక పూజలు నిర్వహించి లాంచనంగా నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొరని సదానంద్,కొరని బాల్ రాజ్ కొరని దయానంద్,కొరని దేవదానం,కొరని అర్జున్ కొరని శ్యామ్,కొరని బాబురావు,కొరని నరేందర్,కొరని యాదయ్య,గుంటి సత్యం వెంకటేష్ మిలిటరీ బాబు రత్నం,దేవదాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, చేద్దాల చంద్రమౌళి రజినిగౌడ్ నరేష్ యాదవ్, సత్యనారాయణగౌడ్ దేవేందర్ గౌడ్ హరికిరణ్ గౌడ్, భక్తులు తదితరులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## వాడవాడలా జెండా పండుగ..

జాతీయ జెండాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
రాజేంద్రనగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు15 (సూర్యరేఖ)** భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్‌గౌడ్ దుర్గానగర్, లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్ప ఆపోకాలనీ వాంబే కాలనీ మైలార్ దేవ్ పల్లి,వినాయక్ నగర్ ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగరవేశారు. ఉప్పర్ పల్లిలో పలుగు చెరువు మహేష్,ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలలో సామా ఇంద్రపాల్ రెడ్డి శివరాంపల్లి,పడమటి శ్రీధర్ రెడ్డి,అత్తాపూర్ లో భాస్కర్ గౌడ్,శివరాంపల్లి ప్రజాభవన్ లో మల్లెల శ్రీనివాస్ రెడ్డి,మాదురి ప్రభాకర్ రెడ్డి,లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘంలో కోరని ప్రసాద్,లు జాతీయ జెండా ఆవిష్కరించారు.మొగల్స్ కాలనీలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాదర్,బుద్వేల్ పాత మున్సిపల్ కార్యాలయం ముందు దేవేందర్ గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం అందుకున్న తహశీల్దార్ శ్రీకాంత్



**చేగుంట,ఆగస్టు15 (సూర్యరేఖ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విధి నిర్వహణ లో ప్రజలకు సేవలు అందిస్తూ,ప్రభుత్వ సూచనల మేరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినందుకు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపునిచ్చి అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని,ఈ అవార్డుతో బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ఆయన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాణిక్యమ్మకాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

జాతీయ జెండాలను ఆవిష్కరించిన
ప్రముఖ సమాజ సేవకులు బాల్ రాజ్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,ఆగస్టు15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణత్రంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.వాడవాడలా జాతీయ జెండాలు ఎగురవేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు కూడళ్ల వద్ద ప్రజాప్రతినిధులు జెండా వందనం చేశారు.రాజేంద్రనగర్ లోని మాణిక్యమ్మకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రముఖ సమాజ సేవకులు బాల్ రాజ్ ముదిరాజ్ హాజరై జెండా జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. ప్రజలకు 79వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం,అహింస,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు బీజేపీ నాయకులూ జి.బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,